TELSA

తెలుగు సొసైటీ ఆఫ్ అమెరికా, కేరాఫ్ రెసిడెంట్ కోఆర్డినేటర్, 11-13-108, రోడ్ నంబర్ 2,

అలకాపురి, హైదరాబాద్-500 035, ఆంధ్ర ప్రదేశ్.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకై ఉచిత సైకిళ్ళ పంపిణీ దరఖాస్తు.

## దరఖాస్తు, పై చిరునామాకు, అందవలసిన గడువు

## జూన్ 15 నుండి జూన్ 30 వరకు అందినవి మాత్రమే పరిశీలించ బడతాయి

మీ దరఖాస్తు అన్ని విధాల పూర్తి చేసి, చూసి పంపండి

1) స్కూలు పూర్తి పేరు, చిరునామా:

2) క్లుప్తంగా స్కూలు చరిత్ర: (స్కూలు మొదలు పెట్టిన తేది, విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల సంఖ్య, రాష్ట్రంలో ఉత్తీర్ణత స్థాయి, ఉన్నత విద్యావకాశాలలో విద్యార్థుల విజయం, పాఠశాలలో వసతులు మొదలైన వివరాలు పొందు పరచ గలరు.) (అదనపు కాగితాలు వాడండి)

3) అడుగుతున్న సైకిళ్ళ సంఖ్య:(నిబంధనలు చూడండి)

4) విద్యార్థుల పేర్లు, క్లాసు, మార్కులు, కుటుంబ ఆదాయం, ఇంటి నుండి బడి దూరం, ఇతర వివరాలు (అదనపు కాగితాలు వాడండి)::

### ప్రధానోపాధ్యాయుడు/ఉపాధ్యాయిని, ఇతర అధ్యాపకుల హామీ పత్రము, సంతకములు

ఈ దరఖాస్తులో మేము పొందుపరచిన సమాచారము, మాకు తెలిసినంత వరకు, పూర్తిగా నిజమేననియు, తెల్సా వారు మా విద్యార్థినీ, విద్యార్థులకు సైకిళ్ళు మంజూరు చేసినట్లైతే, అవి వారికి అందే ఏర్పాటు చేస్తామనియు, సద్వినియోగ పడేటట్లు మా శక్తి వంచన లేకుండా చూస్తామనియు, మీరు విధించిన నిబంధనలు మాకు పూర్తిగా అంగీకారమనియు హామీ ఇస్తున్నాము.

5) ప్రధానోపాధ్యా-(యుని) లేక (యిని) పేరు, సంతకము:

6) కోడ్ తో సహా స్కూలు ఫోన్ నంబరు:

7) ప్రధానోపాధ్యా-(యుని) లేక (యిని) మొబైల్ నంబరు:

8) ఉన్నట్లైతే ఈ మెయిల్ ఐ.డి:

9) స్కూలు ఎకౌంట్ వున్నచో, ఎవరి పేరున వున్నది, బాంక్ పేరు, చిరునామా, ఎకౌంట్ నంబర్, బాంక్ ఫోన్:

10) ఉప ప్రధానోపాధ్యాయులు, లేక, బాధ్యత తీసుకోగల మరియొకరి పేరు, ఫోన్ నంబరు, సంతకం :

11) పాఠశాలలోని మిగిలిన అధ్యాపకుల సంతకాలు:

| | | |
|---|---|---|
| 1. | 16. | 29. |
| 2. | 17. | 30. |
| 3. | 18. | 31. |
| 4. | 19. | 32. |
| 5. | 17.1 | 33. |
| 6. | 20. | 34. |
| 7. | 21. | 35. |
| 8. | 22. | 36. |
| 10. | 23. | 38. |
| 11. | 24. | 39. |
| 12. | 25. | 40 |
| 13. | 26. | |
| 14. | 27. | |
| 15. | 28. | |

## నిబంధనలు

1) గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు మాత్రమే ఈ అవకాశం. 2) దరఖాస్తు పాఠశాలలే మాకు నేరుగా పంపించాలి. మధ్య వర్తులు, మధ్యవర్తి సంస్థలూ స్కూలు వారికి సహాయం చేయవచ్చు గాని, వార్తె దరఖాస్తులు పంపడం వృధా. 3) ఒక్కొక్క పాఠశాలకు **20**ని మించి సైకిళ్ళు ఇవ్వము. వనరులను బట్టి ఇచ్చే సైకిళ్ళ సంఖ్య గాని, పాఠశాలల సంఖ్య గాని మారవచ్చు. జిల్లాకు రెండు స్కూళ్ళ చొప్పున, మొత్తం 50 పాఠశాలలకు ఇవ్వదలిచాము. 4) ప్రతి దరఖాస్తుతోను, మీ వూరి నుండి గాని, దగ్గరున్న పట్నం నుండి గాని, కనీసం ముగ్గురు సైకిల్ డీలర్ల వద్ద నుంచి కొటేషన్స్ తీసుకుని పంపించాలి. 5) నిరుడు మేం ఇచ్చిన సైకిళ్ళు అన్ని చోట్లా కూడా ఇంచుమించు ఒక్కొక్కటి 2500 రూపాయలకే కొనడం జరిగింది. ఎక్కడికక్కడ ఉపాధ్యాయులు బేరమాడి కొన్నారు. అసాధారణ పరిస్థితులలో తప్ప ఇప్పుడు కూడా అదే పరిమితిగా వుంటుంది. 6) కొత్త సైకిళ్ళు, నాణ్యమైన భాగాలతో వచ్చేవి మాత్రమే ఎన్నుకోవాలి. 7) విద్యార్థుల ఎంపికలో, ప్రస్తుతం సైకిళ్ళు లేనివారిని, సిఫారసు చేయబడినవారికిగల అవసరం, ప్రతిభ, స్కూలుకు కనీసం ఒక కిలోమీటరు దూరంగానైనా వుండటం వంటివి అర్హతలుగా పెట్టుకుని ఎంచుకోవాలి. 8) నిర్ణయం విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు తావు లేదు. 9) సైకిళ్ళపై, మా చిహ్నంతో పాటు, మేం ఇచ్చిన సంగతి, విద్యార్థి పేరు వ్రాయించవలసి వుంటుంది, 10) సైకిలు అందుకున్న ప్రతి విద్యార్థి, దాన్ని కనీసం మూడేళ్ళన్నా వాడుకుంటామని, ఆ లోగా అమ్మబోమని, జాగ్రత్తగా చూసుకుంటామని హామీ పత్రం వ్రాసి పంపాలి. ఎంపిక చేసే వారిలో, చిన్న తరగతుల వారికి ఎక్కువ ప్రాధాన్యత  ఇవ్వడం ద్వారా ఈ నిబంధనను పాటించడం సులువవుతుంది. 11) పూర్తి సమాచారం లేకపోతే దరఖాస్తులు పరిశీలించడం కష్టం అవుతుంది. 12)  సైకిళ్ళ పంపిణీ మేం సూచించబోయే నాటికి పూర్తి చేయాలి. 13) పంపిణీకి నిరాడంబరమైన ఏర్పాట్లు చేసుకోవాలి. మేం సూచించబోయే మా ప్రతినిధితో సంప్రదించి వారికి కూడా వీలైన సమయం ఎన్నుకోవాలి. పంపిణీకి చేసిన ఏర్పాట్లకయ్యే ఖర్చు స్కూలు వారే పెట్టుకోవాలి.

(గమనిక: "తెల్సా" అమెరికాలో, కేలిఫోర్నియా రాష్ట్రంలోని లాభాపేక్ష లేని వలంటీర్లు నడిపే సంస్థ. పిల్లలూ, పెద్దలూ కలిసి పాదయాత్రలు చేసీ, చిల్లర డబ్బులు పోగు చేసి, విరాళాలు సమకూర్చుకునే సంస్థ. గ్రామాలు ప్రణాళికా బద్ధంగా, చదువుకున్న వారు కూడా ఊరు వదిలిపోకుండా ఆధునిక రంగాలలో కూడా ఉద్యోగావకాశాలు కలిగించే దిశగా, ఎదగాలన్నది, ఆధునిక వసతులు కలవిగా రూపొందాలన్నది మా లక్ష్యాలలో ముఖ్యమైన అంశం.)

# ప్రశ్నావళి

## దరఖాస్తు పంపించే ముందు ఈ ప్రశ్నావళిలో, ప్రతి ప్రశ్నకూ "అవును" అనే సమాధానం వచ్చిందో లేదో చూసుకుని మరీ పంపించండి

1) స్కూలు పేరు, చిరునామా సరిగ్గా వున్నాయా?

2) హెడ్మాస్టర్, అసిస్టెంట్ హెడ్మాస్టర్ ఫోన్ నంబర్లు, ఈ మెయిల్ ఐడీలు, మొబైల్ నంబరు వ్రాశామా లేదా?

3) బాంక్ సమాచారం అడిగినట్లుగా ఇచ్చామా లేదా?

4) పిల్లల ఎంపిక తెల్సా వారు సూచించిన విధంగా వుందా లేదా? పిల్లల జాబితా వివరాలతో జతయ్యిందా లేదా?

5) అధ్యాపకులందరి సంతకాలు వున్నాయా లేదా?

6) అడిగినట్లుగా కొటేషన్లు జత పర్చామా లేదా? తేడాగా వుంటే తగిన వివరణ ఇచ్చామా లేదా?

7) కవరు మీద సరైన చిరునామా వుందా లేదా? కవరు పైన సరిపడా స్టాంపులు అంటించామా లేదా?

8) గడువు లోపల కవరు అందుతుందా, లేదా?

9) అన్ని నిబంధనలు క్షుణ్ణంగా చదువుకుని, పాటించామా లేదా?

10) ఒకటికి రెండు సార్లు పరిశీలించుకుని, కనీసం ఇద్దరన్నా నిశితంగా చూసి పంపిస్తున్నామా లేదా?

(గమనిక): మీకేమన్నా సందేహాలున్నట్లైతే, అత్యవసర పరిస్థితులలో మా రెసిడెంట్ కో ఆర్డినేటర్కి (40) 24030893 కి ఫోన్ చేసి అడగండి.